RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 21 మార్చి 2026 ఎడిటర్ : ఈథ సుజాత సంపుటి : 12 సంచిక : 277 పేజీలు : 8 వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.


ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## అధికార మార్పునకు కేరళ ప్రజలు సిద్ధం

- ఎన్నికల వేళ రాహుల్ గాంధీ
- త్వరలో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు
- రాష్ట్ర ప్రజలనుద్దేశించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పోస్ట్
- అధికార మార్పునకు కేరళ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యలు



## ఆన్‌లైన్ జూదానికి చెక్...

- మరో 300 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం వేటు
- 'ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా'ను కూడా ఏర్పాటు
- బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటివి అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు



# సంక్షేమానికి పెద్దపీట

మొత్తం రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర పద్దు

తెలంగాణ శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



- మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
- మొత్తం రెవెన్యూ ఆదాయం - రూ.2,41,263 కోట్లు
- రాష్ట్ర పన్ను ఆదాయం - రూ.1,48,185 కోట్లు
- పన్నేతర ఆదాయం - రూ.35,730 కోట్లు
- గ్రాంట్లు - రూ.24,166 కోట్లు
- మొత్తం మూలధన ఆదాయం - రూ.82,870 కోట్లు



### కొత్తగా 2లక్షల మందికి పింఛన్లు, 5లక్షల బీమా

కొత్త పథకాలను ప్రస్తావించిన ఆర్థిక మంత్రి

అర్హులైన 2 లక్షల మందికి నూతన పింఛన్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటన




## ఇండస్ట్రియల్ డీజిల్ ధరల మోత...

- లీటర్ పై ఏకంగా రూ.22 పెంపు
- ఈ పెంపుతో లీటరు ఇండస్ట్రియల్ డీజిల్ ధర రూ.87.57 నుంచి రూ.109.59కి చేరింది.
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కూడా తన ధరలను సవరించింది
- ఈ భారం పరోక్షంగా రవాణా, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పడి చివరికి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది

## ఆందోళనతో ఎల్‌పీజీ బుకింగ్స్ చేసుకోవడం తగ్గిపోయింది




- దేశవ్యాప్తంగా సరిపడా స్టాక్ : కేంద్రం
- గురువారం కేవలం 55 లక్షల ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్
- ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరల పెంపు ఎల్పీజీ ఉత్పత్తిని 40 శాతానికిపైగా పెంచాం
- కేంద్రం కీలక వ్యాఖ్యలు

## తెలంగాణ మరో శ్రీలంక కాబోతోంది

- బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్
- చిప్ప చేతికిచ్చే పాలన కాంగ్రెస్‌ది. మనది బిచ్చపు బతుకులేనా.?
- ఇది ప్రజలను వంచించే బడ్జెట్.
- అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగేదేమీ లేదు



కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ పెదవి విరిచారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ విమర్శించారు బండి సంజయ్. ' చిప్ప చేతికిచ్చే పాలన కాంగ్రెస్‌ది. మనది బిచ్చపు బతుకులేనా...?, ఇప్పుడు తెలంగాణా సమాజం ఆలోచించాల్సిన సమయం.. ఇది ప్రజలను వంచించే బడ్జెట్. అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగేదేమీ లేదు. రైతుభరోసా విషయంలో - మిగతా3లో




## బెంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు

- టీఎంసీ మేనిఫెస్టోను విడుదల చేసిన మమతా బెనర్జీ
- బంగాల్ ఎన్నికలు 2026 - టీఎంసీ మేనిఫెస్టోలోని 10 హామీలివే!

## నర్సరీ నుంచి ఇంటర్ వరకూ

# ఒకే విద్యా విధానం!

- కమిషన్ నివేదికే ఫైనల్ కాదు
- విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తెస్తున్నాం
- ఇవాళ ప్రవేశపెట్టిన పద్దు, ఫ్యూచరిస్టిక్ బడ్జెట్
- అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు
- చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్

ఇవాళ ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తుకే మైలురాయి వంటిదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేశామని, అన్ని రంగాలు, అన్ని వర్గాలకు నిధులు కేటాయించామని తెలిపారు. జూన్ నుంచి ప్రతి కుటుంబానికి ఇందిరా కుటుంబ జీవిత బీమా ద్వారా రూ.5 లక్షల పరిహారం ఇస్తామన్నారు. విద్యారంగ సంస్కరణల కు, ప్రజారోగ్య సంరక్షణకు అధిక నిధులు కేటాయించా మన్నారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ముచ్చటించారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్ర విద్యావిధానంలో మార్పులుంటాయని చెప్పారు. ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టూ వరకు ఒకేచోట చదివేలా విద్యావిధా నం ఉంటుందన్నారు. విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తెస్తున్నామని, వాటిపై కమిటీ అధ్యయనం చేస్తోందని తెలిపారు. విద్యావ్యవస్థలో మార్పులపై కమిషన్ నివేదికే ఫైనల్ కాదని చెప్పారు. జాతీయస్థాయి అధ్యయనం - మిగతా3లో

## ఇప్పుడు జరుగుతున్న యుద్ధాన్ని భారత్ ఆపగలదు

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ప్రపంచంలో పెరుగుతున్న అస్థిరత, ఘర్షణల నేపథ్యంలో శాంతి కోసం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి
- ప్రస్తుతం అంతర్జాతీయ వ్యవహారాల్లో 'బలవంతుడిదే రాజ్యం' అనే నీతి నడుస్తోంది



మహాన్ న్యూస్

# పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేస్తా...








**మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత**

**పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం**

**మహాన్ న్యూస్,దుబ్బాక, మార్చి 19:** పద్మశాలీలు ఆర్థికంగా వెనకబడిపోయారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వపరంగా వారి అభ్యున్నతికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత రవీందర్ అన్నారు. శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో మార్కండేయ దేవాలయంలో.. పద్మశాలి సమాజం అధ్యక్షులు బడుగు రాజు ఆధ్వర్యంలో పలువురు పద్మశాలి కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంగీత తో పాటు కౌన్సిలర్లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమాల అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, 10 వ వార్డ్ కౌన్సిలర్ బడుగు రాజు, 11 వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీకాంత్, 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ లను చేనేత మగ్గాల పై నేసిన ప్రత్యేక శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. మార్కండేయ మహర్షి చిత్రపటాలను అందజేశారు. అనంతరం లచ్చపేటలోని ఎర్రనేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ.. ఆలయ నిర్వాహకులు సిరిగాద రవీందర్ అలయ్ వాల్ స్టిక్కర్లను మున్సిపల్ చైర్ పర్సన్ సంగీత కౌన్సిలర్లతో కలిసి ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్యవర్గ సభ్యులు, సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూన్న కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 19** నేడు జన్మదిన జరుపుకుంటున్న మాజీ మంత్రివర్యులు గౌరవ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మా బీసీ బిడ్డ తెలంగాణ బిడ్డ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ విషయంలో ఈటల రాజేందర్ గారు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మాజీ హైకోర్టు జస్టిస్ ఈశ్వరయ్య గారు విశారదన్ మహరాజ్ గారు బాలగోని బాలరాజ్ గౌడ్ గారు వీరందరూ కూడా బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీలను చట్టసభలలో పంపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఈటల రాజేందర్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ మీ కర్నాటి, వీరి యొక్క జననం, 20,3,1946, ఆ రోజున జన్మించినారు వీరి యొక్క గ్రామం కమలాపురం గ్రామం కరీంనగర్ జిల్లా ప్రస్తుత రాజకీయ పార్టీ బిజెపి వీరి తల్లిదండ్రులు ఈటల ఎల్లయ్య జీవిత భాగస్వామి ఈటల జమున సంతానం నితిన్ రెడ్డి నీత రెడ్డి వీరి యొక్క నివాసం షామీర్పేట్ హైదరాబాద్ వీరి యొక్క ఒక మతం హిందు ఈటెల రాజేందర్ గారి విద్యాభ్యాసం అంత హైదరాబాదులోనే జరిగింది కేశవ్ మెమోరియల్ స్కూల్లో పదవ తరగతి వరకు 1984లో మాసబ్ ట్యాంక్ లోని సైఫాబాద్ న్యూ సైన్స్ కాలేజీ నుండి డిగ్రీ పూర్తి చేసినారు హోలియా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివినారు మరియు ముదిరాజు ముద్దుబిడ్డ ఆయన రెడ్డి కులానికి చెందిన జమున గారిని వివాహం చేసుకున్నారు వీరికి ఒక కొడుకు నితిన్ రెడ్డి కూతురు నీతారెడ్డి ఉన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుండి గెలుపొందిన ఈటల రాజేందర్ గారు తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి పార్టీలో ఉన్నారు ఈటల రాజేందర్ గారు 2003 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరినారు 2004 ఎన్నికలలో కమలాపూర్ నియోజకవర్గము నుండి పోటీచేసి టిడిపి అభ్యర్థి ముద్దగోని దామోదర్ రెడ్డి గారిపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయినారు ఆయన 2008 ఉప ఎన్నికలలో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచినారు వైయస్ హయంలో టిఆర్ఎస్ పార్టీ ఎల్పీ నేతగా ఉన్నారు ఈటల తన వాగ్దాటికి అందర్నీ ఆకట్టుకున్నారు 2009 నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కమలాపురం నియోజకవర్గం హుజురాబాద్ గా మారింది ఆయన 2009 ఎన్నికలలో వాకులాభరణం కృష్ణమోహన్ రావు పై గెలుపొందినారు 2010లో జరిగిన ఉప ఎన్నికలలో ముద్దగోని రామ్మోహన్ రెడ్డి గారి పై గెలిచి నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలిచినారు ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేతరి సుదర్శన్ రెడ్డి పై గెలిచి కెసిఆర్ మంత్రివర్గంలో ఆర్థిక శాఖ ప్రణాళిక శాఖ మరియు చిన్న మొత్తాలు పొదుపు రాష్ట్ర లాటరీ పౌరసరఫరాలు తూనికలు కొలతలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించినారు 2019లో కేసీఆర్ రెండవసారి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా కొనసాగినారు ఈటల పై భూ కబ్జా ఆరోపణల నేపథ్యంలో 2021 మే 1న ఆయనను వైద్య ఆరోగ్య శాఖ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తొలగించి ఆ యొక్క శాఖను కేసీఆర్ గారు నిర్వహించినారు ఆయనను 21 మే 2న మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసినారు అతను ఈటెల రాజేందర్ గారు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను 2021 మే 31న కలిశారు అతను టిఆర్ఎస్ పార్టీ నుండి సభ్యత్వానికి ఎమ్మెల్యే పదవికి 2021 జూన్ 4న రాజీనామా చేసినారు ఆయన 2021 జూన్ 4న ఢిల్లీలోని బిజెపి జాతీయ కార్యాలయంలో కేంద్ర మంత్రి వీరేంద్ర ప్రధాన్ బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుంచుగ్ సమీక్షంలో బిజెపి పార్టీలో చేరారు ఆయన బిజెపి జాతీయ కార్య నిర్వహణ కమిటీలో 2021 అక్టోబర్ 7న ప్రత్యేక ఆహ్వానితునిగా నియమితులయ్యారు ఈటల రాజేందర్ గారు 21 అక్టోబరు 30వ తేదీన జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి 2385 5 ఓట్ల మెజార్టీతో గెలిచినారు ఈటెల చేత నవంబర్ 10న అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్లో హుజురాబాద్ ఎమ్మెల్యేగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు వారి చేత ప్రమాణస్వీకారం చేయించినారు ఆయన 23 జూలై 4న బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ కి ఎన్నికై కేంద్ర పార్టీ హైకమాండ్ నిర్ణయించింది ఈటెల రాజేందర్ గారు 2023 శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఆయన సమీప టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి చేతిలో 16,873 ఓట్ల తేడాతో




ఓడిపోయినారు ఈటల రాజేందర్ గారు 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీచేసి తన సమీప అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పై మూడు లక్షల 91 475 ఓట్ల మెజార్టీతో తొలిసారి గెలిచి పార్లమెంటుకు వెళ్ళినారు నేడు ఆయన యొక్క పుట్టినరోజు సందర్భంగా అభినందన శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు మరిన్ని పుట్టినరోజు జరుపుకొని మా బీసీ సమాజాన్ని మన బీసీ బిడ్డలను మీరు మన బీసీ సమాజానికి మన బీసీలకు బీసీల వాటాల కోసం బీసీలకు చట్టసభలలో 42% రిజర్వేషన్ కోసం చాలా గట్టిగా పార్లమెంటులో నిలదీయాలను కోరుకుంటూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి ఎక్కడ, కె ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎని టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

# తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగు నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్న కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 19** ఓ నేత సమాజమా ఓ చేనేత సమాజమా ఇకనైనా మేల్కొండి ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో పాల్గొనండి ఇందిరా పార్కు నందు జరుగు తెలంగాణ చేనేత కార్మిక సంఘం వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గౌరవ చేరుపెల్లి సీతారాములు గారు మరియు అధ్యక్షులు వనం శాంతి కుమార్ గారి ఆధ్వర్యంలో జరుగు ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్, ఈనెల, 23, 24, 25, ఈ మూడు రోజుల నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న మాజీ ఐఏఎస్ చిరంజీవులు గారు హాజరవుతున్న సందర్భంగా తెలంగాణలోని 33 జిల్లాల నుండి పద్మశాలి సమాజం నేత సమాజం చేనేత సమాజం అందరూ కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా దిగ్విజయంగా జరపాలని కోరుకుంటూ మీ కర్నాటి ఎందుకనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన పద్మశాలి సమాజంపై నేత సమాజంపై చేనేత సమాజంపై చిన్న చూపు చూస్తున్న సందర్భంగా తెలంగాణలోని యావత్తు పద్మశాలి సమాజం నేత సమాజం చేనేత సమాజం వందల సంఖ్యలో వేల సంఖ్యలో పాల్గొని మన యొక్క నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా దిగ్విజయంగా నిర్వహించాలని కోరుకుంటూ మీరందరూ కూడా పాల్గొనాలని ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, మరియు మా ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు మరియు తెలంగాణ



అధ్యక్షులు బాసబత్తిని రాజేశం మరియు ఆల్ ఇండియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి చోళ రాజేశ్వర్ రాపోల్ జగన్ గడ్డం వెంకన్న గవ్వల శంకర్ పెంటకూర ప్రకాష్ అందరూ కూడా పాల్గొని ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని నిర్వహిస్తామని నిర్వహించి తీరుతామని కోరుకుంటూ మీ కర్నాటిఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కర్నాటి అని నాలుగు అక్షరాలు నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ గారు

## శ్రీ విట్టలేశ్వర మందిరం లో ఉగాది పంచాంగ పఠనం



**మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, 19 మార్చి** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు శ్రీ విట్టలేశ్వర్ మందిర్ లో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగం పఠనం చేసిన పండితులు శ్రీ సచిన్ పాటకు గారు. పరాభవ నామ సంవత్సరం యొక్క పంచాంగ ఉద్దేశ్యం ఎవరు కూడా అహంకారం కు పోయి క్రోధం తో ఉండకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని ఈ పరాభవ నామ సంవత్సరం ఉద్దేశం అని శ్రీ సచిన్ పాటకు గారు తెలిపారు. ఈ సంవత్సరం పత్తి పంట ఎక్కువగా పంట వస్తుంది అని ఆయన చెప్పడం జరిగింది.ఈ ఉగాది పంచాంగం లో తానూరు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బీసీలకు లక్ష కోట్ల హామీ రెండేళ్లలో 3,000 కోట్లు కూడా ఖర్చు చేయని ప్రభుత్వం

- దాసు సురేశ్



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి. “హామీలు గాలిలో కలిసిపోతున్నాయి బీసీ నిధులు మురిగిపోతున్నాయి” – బీసీ రాజ్యాధికార సమితి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లలో బీసీల కోసం లక్ష కోట్ల రూపాయలు వ్యయం చేస్తామని ఇచ్చిన హామీ కేవలం కాగితాలకే పరిమితమైందని, ఆచరణలో ఆ హామీ ప్రతిఖింభించడం లేదని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ దాసు సురేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు వార్షిక బడ్జెట్లలో బీసీల కోసం మొత్తం ₹20,000 కోట్లు కేటాయించినప్పటికీ, వాస్తవంలో ₹3,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఇది బీసీల పట్ల ప్రభుత్వ వివక్షతకు స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. గంపెడు ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన బీసీ సమాజం నేడు తీవ్ర నిరాశలో మగ్గుతోందని దాసు సురేష్ అన్నారు. బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కావడం లేదని; బీసీ ఉద్యోగుల పింఛను సౌకర్యాలు నిలిచిపోయాయని; బీసీ కాంట్రాక్టర్ల బకాయి బిల్లులు చెల్లించడం లేదని ఆయన వివరించారు. ఆశించిన న్యాయానికి బదులు ఈ ప్రభుత్వంలో బీసీలపట్ల తీవ్రమైన వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్లో బీసీలకు కనీసం ₹30,000 కోట్లు కేటాయించాలని, అంతేకాకుండా 202526 బడ్జెట్లో ప్రకటించిన ₹11,450 కోట్లను వెంటనే పూర్తిగా వినియోగించాలని బీసీ రాజ్యాధికార సమితి డిమాండ్ చేసింది.

## రామక్కపేటలో ఉగాది ఘనంగా జరిగిన పంచాంగ శ్రవణం



**మహాన్ న్యూస్,దుబ్బాక, మార్చి 19:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేటలోని హనుమాన్ దేవాలయం, శ్రీ సీత రామాంజనేయ దేవాలయంలో గ్రామ కుల పెద్దలు, గ్రామ సర్పంచ్ కొండా విటోభ, గ్రామ పంచాయతీ పాలకవర్గ వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో 2026 శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నూతన పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండా విటోభ, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అర్చకులు,సర్పంచ్ మాట్లాడుతూ, “ఈ సంవత్సరం రైతులకు, వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికీ అద్భుతంగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాలు పురుగుపోయి పాడి పంటలు సమృద్ధిగా పండుతాయి. అందరికీ సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయి“ అని ఆకాంక్షించారు.శ్రీ సీతారామ చంద్ర ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా బైంసా డివిజన్ కేంద్రంలో శుక్రవారం



ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేసుకున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేట పోశెట్టి అన్న గారిని పరామర్శించి, తదనంతరం డాక్టర్ విశారదన్ మహరాజ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చేస్తున్న కార్యక్రమాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కుబీరు మండలం బాలేగాం గ్రామానికి చెందిన నరేష్ వీరభద్ర(పద్మశాలి)ను జిల్లా కార్యదర్శిగా నియమించి, జేఏసీ కార్యక్రమాలు ఎలా ప్రజల్లోకి తీసుకపోవాలి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్, గౌరవ సలహాదారులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ ముధోల్ భూమన్న లు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

## స్వర్గీయ మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ మీ కర్నాటి


**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 19** స్వర్గీయ మల్లు స్వరాజ్యం గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ మరియు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననం 1931 లో జన్మించినారు మరియు వీరి యొక్క మరణం, 19.3.2022. ఆ రోజున మరణించినారని చెప్పడానికి చింతిస్తున్నాను వీరి యొక్క మరణ తేదీకి వీరి యొక్క వయస్సు 95 సంవత్సరములు హైదరాబాద్లో మరణించినారు వీరి యొక్క రాజకీయ పార్టీ సిపిఐఎం వీరు తల్లి తండ్రులు తల్లి చుక్కమ్మ తండ్రి భీమిరెడ్డి రాం రెడ్డి గారు భాగస్వామి మల్లు వెంకట నరసింహారెడ్డి వీరి యొక్క సంతానం గౌతమ్ నాగార్జున కరుణ నివాసం నల్లగొండ తెలంగాణ భారతదేశం వీరి యొక్క మతం హిందూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేయడం గడీలపై దాడులు చేసి ధాన్యాన్ని పేదలకు పంచడం వంటి ఆమె ధైర్య సాహసాలను నిజాం సైన్యాలు ఎదుర్కోలేక ఆమె ఇంటిని తగలబెట్టినారు ఆమెను పట్టించిన వారికి పదివేల రూపాయలు నజరానా అని నిజాం ప్రభుత్వం ప్రకటించింది వీరి యొక్క జీవిత విశేషాలు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలో 1931లో జన్మించినారు మల్లు స్వరాజ్యం నిజాం సర్కారుకు ముచ్చమటలు పట్టించి రజాకర్ల పాలిట సింహ స్వప్నంగా నిలిచినారు 1945 నుండి 1948 సంవత్సరాలలో సాయుధ పోరాటాలలో క్రియాశీలక పాత్ర పోషించి నిజాం సర్కారును గడగడలాడించింది ఈమె పోరాటాలకి తట్టుకోలేక 1947 1948 లో ఈమె ఇంటిని పూర్తిగా దగ్ధం చేసినారు మల్లు స్వరాజ్యం వరంగల్ లో కరీంనగర్ అదిలాబాద్ జిల్లాలలో గిరిజనులను మేలుకొలిపింది ఈమె జానపద బాణీల్లో పాటలను కట్టి స్వయంగా పాడి గ్రామాలలో ప్రజలను ఆకట్టుకునేవారు ఈమె ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నల్లగొండ జిల్లా తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1978 నుండి 1983 వరకు మళ్లీ 1983 నుండి 1984 వరకు రెండు పర్యాయాలు సిపిఐఎం పార్టీ తరపున ఎన్నికైనారు నల్లగొండకు చెందిన ప్రముఖ సాహిత్యవేత తెలంగాణ యోధుడు పార్లమెంటేరియన్ వామపక్ష భావాలతో స్త్రీల ఆధ్వర్యంలో మొదలైన పత్రిక చైతన్య మానవి సంపాదకర్త లో ఈమె ఒకరు స్వరాజ్యం 1954లో మల్లు వెంకట నరసింహారెడ్డి గారిని వివాహం చేసుకున్నారు వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు




కుమారులు గౌతమ్ నాగార్జున కూతురు కరుణ ఉన్నారు మల్లు స్వరాజ్యానికి స్వయానా సోదరుడు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షులు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## భూషణరావుపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ కొరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం





**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలం లోని భూషణరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కొరకై గ్రామ మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్ ఎన్ఎస్ యూఐ కథలాపూర్ మండలం అధ్యక్షుడు కూన సూరజ్ లు కలిసి గౌరవనీయులైన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందిస్తూ ప్రహరీ గోడ అస్తవ్యస్తంగా ఉన్నందున దీనిని సరైన క్రమంలో నిర్మించి విద్యార్థులకు వన్యప్రాణుల నుండి మరియు పాముల లాంటి విషపూరిత అయినటువంటి మరియు అసాంఘిక కార్యకలాపాల నుండి విద్యార్థులను రక్షించుటకు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించుటకు తగు చర్యలు తీసుకొని వారికి ఉన్నత భవిష్యత్తు కల్పించుటకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరుతూ విన్నవిస్తూ వినతిపత్రం అందజేశారు.

## చలివెంద్రాన్ని ప్రారంభించిన తానూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు

: హునుగుందే పుల్లిక్ గారు



**మహాన్ న్యూస్, శ్రీనివాస్, ముధోల్ నియోజకవర్గం మార్చి 20** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు లో చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన తానూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు హునుగుందే పుల్లిక్ గారు. మార్చి నేలలోనే ఎండలు ముదరడంతో బస్టాండ్ పరిధిలో హునుగుందే పుల్లిక్ గారు మంచినీరు అందిచడం జరుగుతుంది. పుల్లిక్ గారు గత 5 సంవత్సరాల నుండి ఈ చలివేంద్ర కార్యక్రమం ద్వారా తానూరు మరియు పరిసర గ్రామాల ప్రజలకు తాగు మంచి నీరు అందిచడం జరుగుతుంది. పుల్లిక్ గారు గత 5 సంవత్సరాల నుండి ఈ చలి వేంద్ర కార్యక్రమం చాలు చేసినందుకు తానూరు గ్రామ ప్రజలు మరియు పరిసర గ్రామ ప్రాంత ప్రజలు హునుగుందే పుల్లిక్ గారిని అభినందిచడం జరుగింది

## అకాల వర్షాలకు పాడైన పంటలను పరిశీలించి రైతులను పరామర్శించిన డాక్టర్ జగన్మోహనరావు గారు.





నందిగామ మండలం లోని చందాపురం, కేతవీరునిపాడు, కంచల, ఐతవరం, కీసర గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల వలన నష్టపోయిన మొక్కజొన్న, అరటి, బొప్పాయి పంట పొలాలను మాజీ శాసనసభలో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు, రైతులు గ్రామస్తులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు పాడైన పంటలను ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు పరిశీలించలేదని, పంట నష్టంకూడా అంచనా వేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన నమోదులో వ్యవసాయ, ఉద్యానవన అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వలన, వారి అలసత్వం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అపరాలు పెసలు, శనగలు, మొక్కజొన్న వంటి పంటలు మద్దతు ధరకు రైతులు అమ్ముకోవాలంటే స్థానిక తెలుగుదేశం నాయకులు రైతుల వద్ద నుండి కమిషన్లు దండుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చింతకుంట లో ఘనంగా ఉగాది వేడుకలు



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలో గురువారం రోజున పద్మశాలి సంఘ భవనంలో తెలుగు సంవత్సరాది పరాబవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉగాది పండగ పునస్కరించుకొని గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు పండితులు పంచాంగం శ్రవణం వినిపించారు ఇట్టి వేడుకలలో అధ్యక్షులు వంగ రవీందర్, ఉపాధ్యక్షులు అల్లె సంతోష్, దైవశెట్టి అన్నం లింబాద్రి, సంఘ సభ్యులు సంక వెంకటి,రాంపెల్లి ఈశ్వర్,ఎంబేరి వ్యాస మహర్షి,గుండేటి రామాంజనేయులు,చిప్ప శ్రీనివాస్, జక్కని శ్రీహరి,అల్లే రాంప్రసాద్ అన్నం మహేష్, రాంపెల్లి మధు,రాంపెల్లి కిషన్,అన్నం స్వామి, కట్ట జగదీష్, రాంపెల్లి ప్రణయ్, మరియు గ్రామస్తులు కర్ణి శ్రీనివాస్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## 27 లక్షలతో ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులు




**మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, 20 మార్చి** నిర్మల్ జిల్లా తానూర్ మండలలోని హిప్నెల్లి గ్రామంలో 27 లక్షల నిధులతో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడకు సర్పంచ్ గంగ సాగర శివరాం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ప్రాథమిక పాఠశాలతో హిప్నెల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ గంగసాగర శివరాం గారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్,రామ్ పాటిల్,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్, సుభాష్, వార్డ్ మెంబర్లు సాయినాథ్ గారు పాల్గొన్నారు.

## ఆకన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం హాజరైన సర్పంచ్ కాట్రవత్ జ్యోతి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 20** మహేశ్వరం మండల పరిధిలోని ఆకన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కాట్రవత్ రోజా కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాట్రవత్ జ్యోతి, ఉప సర్పంచ్ పులిజాల కవిత ప్రధానంగా హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రణాళిక వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు స్థిర నివాసం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోల్లెపాక సంజీవ, కాట్రవత్ ప్రభు, కావాలి రమేష్, కాట్రవత్ చిట్టిబాయి, బోల్లెపాక బాలమణి పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణయ్య, మహిళ సంఘం అధ్యక్షురాలు కమలమ్మ కూడా హాజరై లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు



తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్రవత్ వీరెందర్, చాకలి లక్ష్మణ్, రాము, శివ, శ్రీనివాస్, వెంకటేశ్, రాములు, నర్సింహా, పులిందర్, గంద్య , విజేందర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై, కొత్త ఇంటి చేపట్టిన ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## కాంగ్రెస్ శాసన మండలి ప్రభుత్వ విప్ గా ఎంపికైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపిన పంతులు సాయికుమార్ ఎన్ఎస్ఐ జనరల్ సెక్రెటరీ,. ఎక్స్, తెలంగాణ.




**మ హన్ న్యూస్ మార్చి 20 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం.,.. తెలంగాణ ప్రజల కోసం ముఖ్యంగా విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, పార్టీ పట్ల అపారమైన నిబద్ధత, విశ్వాసం చూపిస్తూ, ముందుకు సాగుతున్న మన నాయకుడు శ్రీ బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీగా తెలంగాణ శాసనమండలి ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన పంతులు సాయికుమార్ పటేల్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎన్ ఎస్ యు ఐ-- ఎక్స్ కుత్బుల్లాపూర్ స్థానికుడు. విద్యార్థి ఉద్యమాల నుండి ప్రారంభమైన మీ ప్రయాణం ఈరోజు రాష్ట్రస్థాయి నాయకత్వానికి చేరుకోవడం, మీ పోరాటం స్ఫూర్తి, పట్టుదల ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనం. మీ వెంట నడిచే ప్రతి కార్యకర్తల్లో మీరు నింపిన ఆత్మవిశ్వాసం, సేవా భావం, పార్టీ పట్ల నిబతకు నిదర్శనం. మీ వెంట నడిచే ప్రతి కార్యకర్తల మీరు నింపిన ఆత్మవిశ్వాసం, సేవా భావం, పార్టీ పట్ల నీ బద్ధత ఇంకా మరింత బలంగా ముందుకు తీసుకువెళుతుందని, మీ నాయకత్వంలో మరింత మంది యువతకు దారి దీపముగా మారాలని ఆకాంక్షిస్తున్నాం... మీ సేవకుడు పంతులు సాయికుమార్ పటేల్.

## ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో వెయ్యి కోట్ల స్కాం

ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాంలు కొనసాగుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులను పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి స్కాంలు చేస్తున్నాడని అన్నారు. అందులో సీఈ, ఈఎన్‌సీ అందరూ రిటైర్డ్ వాళ్లే ఉన్నారని తెలిపారు. నాలుగైదు స్కూళ్లను ప్యాకేజీ చేసి అన్యాయాలకు తెర తీశారని హరీశ్‌రావు మండిపడ్డారు. వీటి టెండర్లలో రూ.1000 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ఇందులో బీజేపీ వారికి ఒకటి, రెండు ప్యాకేజీలు దక్కాయని తెలిపారు. సమయం వచ్చినప్పు డు ఆ వివరాలన్నీ బయటపెడతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పూర్తి చేయగా, అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న 26 నియోజకవర్గాలకు ఇవ్వలేదని హరీశ్‌రావు తెలిపారు. కక్షపూరితంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్కూళ్లు మంజూరు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, అలాగే కొందరు బీజేపీ ఎమ్మెల్యేల కు మాత్రం స్కూళ్లు కేటాయించారని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ అవినీతి జరుగుతోందని హరీశ్‌రావు అన్నారు. కాంట్రాక్టర్లు ఆర్గనైజ్డ్ రింగ్ గా అయ్యి పనులను పంచుకుంటున్నారని అన్నారు. 76 స్కూళ్లకు సంబంధించిన ప్రతి టెండర్ కి ఎక్సెస్ ధర కోట్ చేసి దక్కించుకున్నారని తెలిపారు. టెండర్లలో కనిష్టంగా 4.59% నుంచి గరిష్టంగా 4.96% ఎక్సెస్‌తో, నిబంధనల ప్రకారం 5% దాటకుండా పక్కా ప్లాన్‌తో కొల్లగొట్టారని విమర్శించారు. ఒక్కో స్కూలుకు రూ. 250 కోట్లు కేటాయించగా, అందులో సివిల్ వర్క్స్ కోసమే సుమారు రూ. 150 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. 76 స్కూళ్లకు సంబంధించి ప్రభుత్వ అంచనా వ్యయం రూ. 10,199.54 కోట్లు కాగా, కాంట్రాక్టర్లు దాన్ని రూ. 10,693.55 కోట్ల ఎక్సెస్‌తో దక్కించుకున్నారని అన్నారు. అంటే కేవలం ఈ టెండర్ల ద్వారా సుమారు రూ. 494 కోట్లు ప్రజాధనాన్ని అదనంగా దోచిపెడుతున్నారని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం

## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన రాథోడ్ రాందాస్ గారిని శాలువాతో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.





**మహాన్ న్యూస్ ఈరోజు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసి,** ఈ సందర్భంగా నాయకులు, ధర్మాజీ రాజేందర్ మాజీ చైర్మన్, వెంకట్ రాం రెడ్డి మాజీ చైర్మన్, పతి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ, అమెడ శ్రీధర్ మాజీ టెంపుల్ చైర్మన్, రాజు మాజీ సర్పంచ్, రవికిరణ్, పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# స్వర్గీయ శ్రీమతి అంజలి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 20** కీర్తిశేషులు శ్రీమతి శ్రీపతి అంజలి గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి మనోహర్ మరియు వీరితో పాటు రజిని అంజలి గారి ఏకైక కూతురు వారు కూడా పాల్గొనడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమ స్థలం టివోలీ గార్డెన్ సికింద్రాబాద్ నందు జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో స్వర్గీయ అంజలి గారు వారు పద్మశాలి సమాజానికి ఎనలేని సేవలు అందించినారని చెప్పడానికి ఈరోజు వచ్చిన వారి యొక్క అభిమానులు అంజలి గారు గతంలో అఖిలభారత పద్మశాలి సంఘం మహిళా విభాగానికి అధ్యక్షురాలుగా మహిళ లోకానికి ఎనలేని సేవలు అందించినారు అని చెప్పడానికి వారి యొక్క దశదిన కార్యక్రమంలో వందల సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది మరియు ఈ యొక్క మహిళ లోకానికి నా తరపున అభినందనలు శుభాకాంక్షలు ఎందుకనగా ఆమె సేవలను నేడు వీరందరూ కూడా అంజలి గారి గురించి కొనియాడినారు ఎవరి నోట చూసిన అంజలి అంజలి అని అక్కడ మహిళా లోకం అంజలి గారిని జ్ఞాపకం చేసుకోవడం నేను కంటతడి పెట్టినాను వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించిన మహిళా లోకం మరియు వారితో పాటు నేను కూడా వారందరితో పాటు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది మరియు అంజలి గారు కీర్తిశేషులు మా అన్నగారైన రుద్ర బలరాం గారి ప్రథమ కూతురు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను అంజలి గారికి నేను ఎక్కడ కనిపించినా నమస్తే కాక బాగున్నారా అని మనసు పూర్తిగా మాట్లాడిన నా బిడ్డ ఈరోజు కానరాణి లోకాలకు వెళ్ళినందుకు మరియు వారి యొక్కభర్త గారు నాకు చాలా సుపరిచితులు వారు కూడా నేనంటే ప్రేమాభిమానము మరియు నాకు కూడా శ్రీపతి కాళీ చరణ్ నా అభిమాని వారు కూడా పద్మశాలి సమాజానికి నేత సమాజానికి చేనేత సమాజానికి బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు వర్గాలకు ఎనలేని సేవలు అందించినారు అని చెప్పడానికి వారి యొక్క రోలింగ్ స్టీల్ షాపు రాణిగంజ్ లో ఉండినది సుమారు ఆ షాపు ఒక 50 60 సంవత్సరముల నుండి వీరు ప్రజలకు సేవలు అందిస్తున్నారు మరి ఎవరు కూడా కొత్త గృహము నిర్మించుకోవాలన్న వీరు వారికి ఇనుప చూవ్వలు అనగా నిర్మాణానికి సంబంధించిన స్టీల్ ఇనుము అనగ మనము గృహానికి ఉపయోగిస్తాము ఇనుప చువ్వలు 10, ఎంఎం 16 ఎంఎం 20 ఎంఎం ఇలా చాలా సైజులు ఉంటాయి వీరు టాటా కంపెనీ నుండి మన పద్మశాలి సమాజానికి ఎవ్వరూ నూతన గృహము నిర్మించుకోవాలన్నా వారికి వీరు పూర్తి సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరి గృహ నిర్మాణానికి కావలసిన స్టీల్ సప్లై చేసినారు చేస్తా ఉన్నారు మరియు వీరి యొక్క సేవలు కూడా కాళీ చరణ్ గారి సేవలు అభినందనీయం మరియు నేడు కాళీ చరణ్ గారి భార్య స్వర్గీయ అంజలి గారు మీ నుండి దూరమైనందుకు ఈ వయసులో కాళీ చరణ్ గారికి సుమారు 7పదులు వయసులో మీకు ఆ భగవంతుడు తీరని అన్యాయం చేశాడని చెప్పడానికి భాదిస్తున్నాను నివాళులర్పిస్తున్నాను శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉన్నాను శ్రీపతి అంజలి గారు మీరు ఏ లోకంలో ఉన్న భగవంతుడు మీ ఆత్మకు శాంతిని ఇవ్వాలని కోరుకుంటూ అలాగే భగవంతుడు మీయొక్క కుటుంబ సభ్యులకు అనగా మీ భర్త మీయొక్క బిడ్డలు మీ యొక్క



అల్లుళ్ళు నియొక్క కొడుకులు నీయొక్క కోడళ్ళకు అందరికీ కూడా ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, కష్టాలు ఎక్కడో కన్నీళ్లు ఎక్కడో కర్నాటి అక్కడ, కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైమ్ మనోహర్, మనోహర్ అను నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ రాా

# ప్రతి సోమవారం మండల స్థాయి అధికారి గ్రీవెన్స్‌కు హాజరు కావాల్సిందే

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు .**

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పిజిఆర్ఎస్‌కు 43 అర్జీలురెవెన్యూ క్లినిక్‌కు 9 అర్జీలు**



**పాడేరు :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43, రెవెన్యూ క్లినిక్ కు 9 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల్ స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లాస్థాయిలో ప్రజా ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే గ్రీవెన్స్ ను కూడా నిర్ణీత గడువులోపు అర్జీ దారంతో మాట్లాడే సమస్యను పరిష్కారించి, గ్రీవెన్స్ హోటల్ లో అప్లోడ్ చేసి ఫిర్యాదును క్లోజ్ చేయాలన్నారు. అప్పుడు మాత్రమే పోర్టల్లో పెండింగ్ లేకుండా ఉంటుందని లేకుంటే పదేపదే అప్లికేషన్ రిపీట్ అవుతుందని తెలియజేశారు. గ్రీవెన్స్ లో అర్జితాలు ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ఓవవనేబజీఎ.జీజూ.ఐనీల.తిని (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదిం చవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాల యాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పిర్యాధుదా రునితో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలని, ఫిర్యాదును ముగించుటలో ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించరాదని, విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కాటికి పంపేదాకా ఆగని కసాయి బంధం

**ప్రాణముండగానే శ్మశానానికి శ్రీధర్**

**రక్తం పంచుకున్నోళ్లే రాక్షసులైతే.. ఇక దిక్కెవరు??**

**భారమనుకున్నారో, బాధ్యత విస్మరించారో గానీ..**

**నిస్సహాయుడిని నిర్దాక్షిణ్యంగా వదిలేసిన వైనం!**

**జగిత్యాల :** కన్నవారు, ఉన్నవారు అండగా నిలవాల్సిన క్లిష్ట సమయంలో కసాయిగా మారిన వైనం జగిత్యాల పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. రక్తసంబంధం అని కూడా చూడకుండా, ప్రాణాలతో ఉన్న వ్యక్తిని మృత్యువు ఒడిలోకి నెట్టేలా స్మశానవాటికలో వదిలివెళ్లిన అమానుష ఘటన స్థానికులను గ్భ్రాంతికి గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే, శ్రీధర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా రెండు కిడ్నీలు పాడై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి సహకరించకో లేక సేవ చేసే ఓపిక లేకనో తెలియదు కానీ, అతని కుటుంబ సభ్యులు అత్యంత దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న శ్రీధర్‌ను బతికించుకోవాలని చూడాల్సింది పోయి, ఇక చనిపోతాడనే భావనతో అమానవీయంగా పట్టణంలోని స్మశానవాటికలో పడవేసి వెళ్ళిపోయారు. కనీసం మానవత్వం లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని అలా వదిలేయడం స్థానికంగా పెను దుమారం రేపింది. నిజానికి, ఆధునిక సమాజంలో మనుషుల మధ్య మమతలు ఎంతలా మంటగలుస్తున్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. ఆసుపత్రి బెడ్‌పై ఉండాల్సిన వ్యక్తిని, అనాథలా శ్మశానానికి చేర్చడం వెనుక ఉన్న కర్కశత్వం చూసి సభ్య సమాజం ముక్కున వేలేసుకుంటోంది. ప్రాణం పోయే వరకు కూడా కళ్ళల్లో వత్తులు వేసుకుని కాపాడాల్సిన కన్నప్రేమ, ఇక్కడ కాలయముడిగా మారింది. కనీసం అంతిమ సంస్కారాల దాకైనా ఆగలేని ఈ తొందరపాటు, మానవ సంబంధాలలోని డొల్లతనాన్ని ఎత్తిచూపుతోంది. అయితే, స్మశానవాటికలో ఎవరో మూలుగుతున్న శబ్దాన్ని విన్న స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా, దీన స్థితిలో ఉన్న శ్రీధర్ కనిపించాడు. మానవత్వం ఇంకా చావలేదని నిరూపిస్తూ స్థానికులు తక్షణమే స్పందించి అతనికి నీళ్లు అందించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అతడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీధర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కన్నవారిని కడదాకా కాపాడాల్సిన కుటుంబ సభ్యులే ఇలాంటి క్రూరమైన చర్యకు పాల్పడటం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాజం ఎటువైపు వెళ్తోందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నా రు. ఈ దారుణంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ క్రూరత్వానికి పాల్పడిన వారిపై చట్టం తన పని తాను చేయాలని, అనాథలా మారిన శ్రీధర్‌కు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేసుకున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేట పోశెట్టి అన్న గారిని పరామర్శించి,



తదనంతరం డాక్టర్ విశారదన్ మహరాజ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చేస్తున్న కార్యక్రమాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కుబీరు మండలం బాలేగాం గ్రామానికి చెందిన నరేష్ వీరభద్ర(పద్మశాలి)ను జిల్లా కార్యదర్శిగా నియమించి, జేఏసీ కార్యక్రమాలు ఎలా ప్రజల్లోకి తీసుకపోవాలి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్, గౌరవ సలహాదారులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ ముధోల్ భూమన్న లు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కో కన్వీనర్ రావుల శేషగిరి బిజెపి.



**మ హన్ న్యూస్ మార్చ్ 20 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం... నిబద్ధత గల నాయకుడు, పేదల గొంతుక ఉద్యమ కాలం నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తూ మల్కాజ్గిరి ప్రజల ఆశీస్సులతో పార్లమెంటులో గళం వినిపిస్తున్న మీకు మరిన్ని విజయాలు అందాలని ఆకాశిస్తున్న భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కో కన్వీనర్ రావుల శేషగిరి గాజుల రామారం మాజీ కార్పొరేటర్.

## ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్

## ఒక్కో కుటుంబంపై రూ.9 లక్షల అప్పుమోపారు

రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్ అని తెలంగాణ జాగృతి నేత కవిత అన్నారు. రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. 56 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇచ్చింది 4 శాతం నిధులే. తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఎంబీసీ మినిస్ట్రీ, ఎంబీసీలో వెనుబడిన కులాలకు కార్పొరేషన్లు అన్నారు. ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ రాష్ట్రంలో గిరిజన మంత్రి లేని మొదటి ప్రభుత్వం ఇది. మైనార్టీ మంత్రి కూడా మొన్నటి వరకు లేదు. దీనిపై మేము పోరాటం చేస్తే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారు. కచ్చితంగా లంబాడా మినిస్టర్ ను కూడా నియమించాలని డిమాండ్ చేస్తున్నాంమని అన్నారు. ఇక 22 లక్షల 50 వేల ఇళ్లు కడతామని చెప్పి వాటికి 5,500 కోట్లు మాత్రమే కేటాయించారు. గతే బడ్జెట్ లో 12 వేల కోట్లు కేటాయిస్తే ఈ సారి 7 వేల కోట్లు తగ్గించారు. అందుకే ఇది విజన్ బడ్జెట్ కాదు. రీ విజన్ బడ్జెట్ మాత్రమే అంటున్నా. 20 వేల కోట్లు అప్పులు రీస్ట్రక్చర్ చేసుకునేలా చేశామని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్ దాదాపు 20 వేల కోట్లు అని గత బడ్జెట్ లో చెప్పారు. వచ్చింది మాత్రం 11 వేల 120 కోట్లు మాత్రమేనని అన్నారు.

## సన్నిధి రమేష్‌కు ఘన సత్కారం

**తిరుమలలో సన్నిధి శరభయ్య మఠం ఏర్పాటు చేయాలి....**

**యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్...**

**రేణిగుంట :** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తొలి దర్శనం మరియు మలి దర్శనం ముగించుకున్న అనంతరం, సన్నిధి రమేష్ మామ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్, ధర్మవరం రాజన్న, గడ్డమడుగు రఘురామయ్య, లోకేష్ కలిసి రమేష్ మామ ని ఆత్మీయంగా పలకరించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.? సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ, తిరుమలలో సన్నిధి శరభయ్య పేరిట ప్రత్యేకంగా ఒక మఠాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టీటీడీ పాలకమండలిలో సన్నిధి యాదవులకు సంబంధించి ఒకరికి శాశ్వతంగా బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించాలని, ఈ మేరకు టీటీడీ బోర్డు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. స్వామి వారి సేవలో తరతరాలుగా కొనసాగుతున్న యాదవుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు టీటీడీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. భక్తిభావంతో పాటు సామాజిక హక్కుల సాధన దిశగా సాగిన ఈ భేటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## మీ ప్రత్యేకతను చూపినప్పుడే విజయం

**ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పని చేయాలి**

**గ్రూప్- 1కు ఎంపికైన వారికి హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్ :** 'ఎంతో కష్టపడి చదువుకుని గ్రూప్ - 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పలు శాఖల్లో అధికారులుగా మీరు విధులు నిర్వహించనున్నారు. మీనే మీ విభాగాల్లో ప్రత్యేకతను చాటాలి. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మీ చర్యలుండాలి. మీ ప్రతి చర్య పారదర్శకంగా ఉండాలి.. ప్రజాప్రయోజనమే లక్ష్యంగా ఉండాలి. ప్రజలకు పూర్తి అవగాహన ఉంటే.. పరిపాలన సులభమౌతుంది. వారి మద్ధతు కూడా సంపూర్ణంగా అందుతుంది. చరిత్రను ఫాలో అయి.. మీ విభాగాల్లో ఎవరికి వారు కొత్త చరిత్రను సృష్టించాలి ' అని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అన్నారు. గ్రూప్ -1 కేడర్‌కు ఎంపికైన ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంల భాగంగా శుక్రవారం డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో హైడ్రా కమిషనర్ మాట్లాడారు. హైడ్రా కార్యకలాపాలను వివరించారు. ఆదిలో హైడ్రా ఎదుర్కొన్న సవాళ్లను.. వాటిని అధిగమించిన తీరును తెలిపారు. హైడ్రా అంటే ప్రజల్లో పూర్తిగా అవగాహన రావడంతో తాము చేపట్టే కార్యక్రమాలకు పూర్తి స్థాయి మద్ధతు లభిస్తోందన్నారు. సామాజిక మాధ్యమాల్లో గమనిస్తే.. హైడ్రా అంటే ఆదిలో దాదాపు 70 శాతం నెగిటివిటీ కనిపించేది.. ఇప్పుడా శాతం రివర్స్ అయ్యిందన్నారు. 85 శాతం మంది హైడ్రా పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. ఇదంతా ప్రజలకు అర్థమయ్యేలా మన కార్యకలాపాలు సాగించడం.. గ్రౌండ్‌మీద ఫలితాలు చూపించడంతో సాధ్యమైందన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలు

**కోడుమూరు :** పోటీలను ప్రారంభించిన మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఉగాది

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551